
# మోటు మనిషి



**కె. ఎన్. వై.**
**పతంజలి**

అతని వయసు నా వయసు చేత రెండు సార్లు భాగారింప బడుతుంది. అతని ఒళ్ళు కూడా నా సైజు ఇద్దరు మనుష్యులకు సరిపడా ఉంది. అతను వ్యవసాయదారుడే అయిన పక్షంలో, పొలానికి సరిపడే ఎరువు అతని ఒంటినే ఉంది.

కాని, వెధవకి బుద్ధే ఉన్నట్టు లేదు. ఖచ్చితంగా చెప్పగలను. లేదు. ఉంటే నే నతన్ని మర్యాదగానే — "మీరు నా సీట్లోకి వచ్చేస్తారా— నా కా కిటికీ పక్క చోటిచ్చేసి?" అనడిగి నప్పుడు— "లాను . . . నాను సుట్ట కాల్చుకోవాలి" అని నిర్మొహమాటంగా చెప్పాడు.

“బస్సే చుట్ట వెట్టక్ గ్యకూడదు” గట్టిగా నిశ్చయించుకున్నాం.

బస్సు వేగంగా పోతూంది గాలికి నా జోబు ఒకని చంద్రాస్తం కొంపం కదులుతూ ఉంది. బిద్దు ఈ.

అరచేతు ఒంటో చెప్పలు. వాటికి స్ప్రాటన్ ఫ్లాగాలేసి తప్పెట్లు వాటికి మురికి పట్టుకున్న ఎటువ్యా, తెలుపు పాళ్ళు.

బుద్ధి లేకపోయిన తరువాత ఇలా ఏమేం ఉంటే ఏం లాభం ఏమిటి లాభం?

ఉలు ఉదయం లేచిన దగ్గిర నుంచి తల నొప్పిగా ఉంది దరిద్రపు తలనొప్పి. తెలుగు సినిమాలాగున్నా వచ్చిన వెంటనే తగ్గి పోదు. నిద్ర లేచి మంచం మీద నుంచి కాళ్ళు కింద పెట్టేసరికి, పనిలేని పెళ్ళాం లాగ, పనున్న స్నేహితుడి లాగ వచ్చేసి నెత్తికెక్కి కూర్చుంది దిక్కుమాలిన తలనొప్పి.

మళ్ళీ పక్కన కూర్చున్న నాయుడి కేసి చూశాను. అతను కిటికీలోంచి కనబడుతూన్న చెట్లకేసీ, చేమలకేసీ కాబోలు దీక్షగా చూస్తున్నాడు. వీడి దృష్టి తగిలితే అవి చటుక్కున చచ్చి ఊరుకుంటాయి.

వీడు ఎంతకీ చుట్ట కాల్చటానికి ప్రయత్నించటం లేదు. ఇలా వాడు చుట్ట తీసి ముట్టించ ప్రయత్నించడం, నే నిలా మొదట ఇంగ్లీషులోనూ, తర వాత తెలుగులోనూ అభ్యంతరం చెప్పి పగ తీర్చుకోవడం— ఈ వేళటికి సరదా తీరేలా లేదు.

కిటికీ పక్క సీటయితే ఓ చేయి కిటికీ చువ్వల మీద ఆన్చి, రెండో చేయి ఎదటి సీటు తాలూకు చట్టం మీద ఆన్చి, చేతుల మీద తలాన్చుకుని పడుకోవచ్చు— ముఖ్యంగా ఇలా తల నొప్పిగా ఉన్న సమయాల్లో.

కానీ, ఈ భారతదేశపు హృదయాలయిన పల్లెటూరి తాలూకు పౌరుడు, రాతి గుండెవాడు ఎక్కడ బస్సు దిగి పోయి నన్ను సంతోష శిఖరాల మీదికి ఎక్కిస్తాడో? అడిగాను.

అతను నా కేసి పరీక్షగా చూశాడు. “సాదారం.” చచ్చాం. వీడు నన్ను చివరి వరకూ వదలడు.

“మం దే ఊరు?” నాయుడడిగాడు నన్ను.

నా ఎడమ చేతి పక్కకి చూశాను. ఓ ముప్ఫై ఏళ్ల వయసున్న టెరిలీన్ బట్టల ఆసామీ పత్రిక ఒకటి మధ్యకి మడత పెట్టి చదువుతున్నాడు.

“ఎక్కడికి వెళ్తున్నావు?” నాయుడే మళ్ళీ అడిగాడు.

గొంతు తగ్గించి, “వెస్ట్ జర్మనీ” అన్నాను నెమ్మదిగా.



పళ్ళోయమ్మ పళ్ళు — చిత్రం - వి. ఆగాచార్య (ధర్మపురి)

నాయుడికి అర్థ మయినట్లు లేదు. “అదెక్కడ?” ఆశ్చర్యంగా అడిగాడు.

“చోడవరానికి ఇంకా అవతలుందిలే” అన్నాను.

“సాదారంలో ఈ బస్సాగిపోద్ది. ఆ మీది కెళ్ళదు.” నాయుడు ముతకగా నవ్వాడు.

“చోడవరంలో దిగిపోయి నడుచుకుంటూ వెళ్ళిపోవచ్చులే.” విసుగ్గా అన్నాను. దెబ్బతో నోరు మూసుకున్నాడు.

బస్సు ఆగింది. చిన్నాపురం జంక్షన్. ఇద్దరో ముగ్గురో దిగి ఆరుగురు దను కున్నాను కానీ ఏడుగురు ఎక్కారు. లాభం లేదు. నాకు తెలియకుండానే ఏడో ఊర్లో ఎంత రెండురా దిగి ఎంతమంది ఎక్కారో లెక్క పెడుతూ చెక్కర్ ఉద్యోగం చేస్తున్నాను.

తలనొప్పి రానురానూ ఎక్కువవుతూంది, చిరాకుగా ఉంది. జేని యున్నులు పరాకుగాను, కాదలుచుకునే

